రాష్ట్ర తొలి సీఎం కేసీఆర్‌ను కలిసిన బీఆర్ఎస్ మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, రెడ్‌హిల్స్ మహిళా మండలి అధ్యక్షురాలు ఏకుల అనిత.
– అబిడ్స్

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కలకుంట్ల చంద్రశేఖర రావును కలిసిన జగపతి సాయి కుమార్.
– అబిడ్స్

బోనాల ఉత్సవాల నిధుల కోసం దరఖాస్తులు చేసుకోండి

చిక్కడపల్లి, జూన్ 28 : ముషీరాబాద్ నియోజకవర్గం పరిధిలో అమ్మవారి దేవాలయాల నిర్వాహకులు బోనాల ఉత్సవాలకు నిధుల కేటాయింపు కోసం దరఖాస్తులు చేసుకోవాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ శుక్రవారం ప్రకటన విడదల చేశారు. త్వరలోనే రివ్యూ మీటింగ్ ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గం పరిధిలోని అన్ని డివిజన్ల లోని దేవాలయాల నిర్వాహకులు గాంధీనగర్ డివిజన్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాని, కాచిగూడ లోని తుల్జా భవాని అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయంలో గాని దరఖాస్తులను అందజేయాలని కోరారు. దేవాలయం ఫొటోలు 2, దేవాలయం బ్యాంక్ అకౌంట్ నంబర్, అధ్యక్ష, కార్యదర్శి ఆధార్ కార్డు, గత సంవత్సరం చెక్కు సంబంధించిన జిరాక్స్, రెవెన్యూ స్టాంపులు తదితర వివరాలకు సంబంధించిన పత్రాలను జతపరిచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు బీఆర్ఎస్ నాయకుడు ముచ్చకుర్తి ప్రభాకర్‌ను 9392222117 సంప్రదించాలని తెలిపారు.

జీహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

జీహెచ్ఎంసీ కమిషనర్ అమ్రపాలిని కలిసి బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

- నియోజకవర్గంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి చర్చించినట్లు వెల్లడి

అంబర్‌పేట, జూన్ 28 : అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ శుక్రవారం జీహెచ్ఎంసీ నూతన కమిషనర్ అమ్రపాలిని కలిశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన కమిషనర్‌ను ఎమ్మెల్యే కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిషనర్‌తో ఆయన అంబర్‌పేట నియోజకవర్గంలో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో చేపట్టనున్న అభివృద్ధి పనుల గురించి చర్చించారు. నియోజకవర్గంలోని ఐదు డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు జాబితాను కమిషనర్‌కు అందజేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు ఇ.విజయ్‌కుమార్‌గౌడ్, బి.పద్మావెంకటరెడ్డిలు కూడా ఉన్నారు.

తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం లోగో ఆవిష్కరణ

లోగో ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న కేవీ రమణాచారి తదితరులు

తెలుగు యూనివర్సిటీ, జూన్ 28 : తెలంగాణ కల్చరల్ ఆర్గనైజర్స్ ఫోరం కళాకారులు, సమాజహితం కోసం పనిచేయాలని విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ కేవీ రమణాచారి సూచించారు. పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో తెలంగాణ కల్చరల్ ఫోరం ఆవిష్కరణ సభ ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఫోరం లోగోను రమణాచారి ఆవిష్కరించి మాట్లాడుతూ.. ప్రజలు, ప్రేక్షకుల కోసం సంస్థలు పనిచేయాలని ఆకాంక్షించారు. సంగీత గురువు కె.రామాచారి ప్రసంగిస్తూ కళాకారుల కార్యక్రమాలకు కళా సంస్థల ఆర్గనైజర్లు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. కళాకారులకు ప్రేక్షకులకు అనుసంధానంగా ఫోరం పనిచేయాలని గాయని సురేఖ మూర్తి ఆకాంక్షించారు. ఫోరంకు 25వేల విరాళాన్ని ఈ సందర్భంగా గోపీకృష్ణ అందజేశారు. కిన్నెర సంస్థ నిర్వాహకులు రఘురాం, గాయని విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం యోగిత తదితరులు పాల్గొన్నారు.

ఐఎస్‌బీఎన్ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, కమల్ నారాయణ్, కఱ్ఱా, వందనసాంబ తదితరులు

దేశాభివృద్ధిలో బాధ్యత వహించేలా ప్రోత్సహించాలి

కాచిగూడ, జూన్ 28 : దేశ ఆర్థిక వ్యవస్థ బాగుపడే విషయాలను వెలుగులోకి తీసుకురావాలని ఉస్మానియా యూనివర్సిటీ రిజిస్ట్రార్ పి.లక్ష్మీనారాయణ అన్నారు. మార్వాడి శిక్ష సమితి, రామ్‌నాథ్ గుల్జారీలాల్ కేడియా కాలేజ్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో ఓయూ బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగం సహకారంతో శుక్రవారం కేడియా కళాశాలలో భవిష్యత్ వ్యాపార ధోరణులు–అత్యాధునిక ఆవిష్కరణలపై జాతీయ సెమినార్ నిర్వహించారు. అనంతరం ఐఎస్‌బీఎన్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడుతూ.. కొత్త ఆలోచనలతో దేశాభివృద్ధిలో బాధ్యత వహించేలా విద్యార్థులను ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓయూ ప్రొఫెసర్లు ఎం. రాములు, పి.వెంకటయ్య, వి.సుధా, రాహుల్‌ముద్ర, మినాల్, పింకల్‌పటేల్, లక్ష్మీనివాస్‌శర్మ, మార్వాడి శిక్ష సమితి అధ్యక్షుడు కమల్ నారాయణ్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

లంగర్‌హౌస్‌లో డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి పర్యటన

లంగర్‌హౌస్‌లో పర్యటిస్తున్న దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి, గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్

మెహిదీపట్నం, జూన్ 28 : గోల్కొండ కోట బోనాలను పకడ్బందీగా నిర్వహించడానికి పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేపడుతున్నామని దక్షిణ, పశ్చిమ మండలం డీసీపీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం లంగర్‌హౌస్‌లో ఆయన గోల్కొండ ఏసీపీ సయ్యద్ ఫయాజ్, ఇన్‌స్పెక్టర్లు రఘు, రాజేంద్రప్రసాద్‌లతో కలిసి పర్యటించారు. జూలై 7 వ తేదీన లంగర్‌హౌస్‌లో బోనాల ఉత్సవాల ప్రారంభం కోసం ఏర్పాటు చేసే వేదిక, ఊరేగింపు, పట్టు వస్త్రాల సమర్పణ, బంగారు బోనం సమర్పణ, గోల్కొండలో బోనాల ఊరేగింపు జరిగే రూట్‌ను ఆయన పరిశీలించారు. బోనాల ప్రారంభ ఉత్సవాల గురించి ఫెస్టివల్ కమిటీ సభ్యులు కె. అరవింద్ మహేశ్‌కుమార్, కె.చంటి బాబు, జి. నరేశ్‌లు డీసీపీకి వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నెల రోజుల పాటు జరిగే బోనాలను పకడ్బందీగా నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.

వ్యవసాయ అధికారుల సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డికి వినతిపత్రం ఇస్తున్న సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్

చిక్కడపల్లి, జూన్ 28 : రాష్ట్ర వ్యవసాయ అధికారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం అధ్యక్షుడు డాక్టర్ వైద్యనాథ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ చిన్నారెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. వ్యవసాయ అధికారుల బదిలీలు, పదోన్నతలు, జీవో నంబర్ 317 సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్, బి. కృపాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి. కృపాకర్‌రెడ్డి, నాయకులు రవీందర్, శ్రీనివాస్ గౌడ్, శశిధర్‌రెడ్డి, వికాస్‌పటేల్, కరుణాకర్, ప్రసాద్, మాలిక్ తదితరులు పాల్గొన్నారు.

రోగి సహాయకులకు అన్నదానం

ఎంఎన్‌జే దవాఖానలో అన్నదానం చేస్తున్న ఎస్ఎం ముజీబ్‌హుస్సేనీ

సుల్తాన్‌బజార్, జూన్ 28: ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో అసద్ అన్వర్ మోమె రియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీఎన్జీవో కేంద్ర సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్ఎం ముజీ బ్‌హుస్సేనీ విచ్చేసి అన్నదానం చేశారు. టీఎన్జీవో హైదరాబాద్ జిల్లా శాఖ అసోసియేట్ అధ్యక్షుడు కేఆర్ రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు కురాడి శ్రీనివాస్, ప్ర ర కార్యదర్శి వైదిక్ శస్త్ర, సభ్యులు ము ఖీం ఖురేషి, శ్రీధర్ నాయుడు, ఏపీఆర్‌వో మహ్మద్ అబ్దుల్ వహీద్ పాల్గొన్నారు.

శుభాకాంక్షలు..

నూతనంగా హైదరాబాద్ సెక్టార్–8 ట్రాఫిక్ డీసీపీ బాధ్యతలను స్వీకరించిన రాహుల్ హెగ్గేను రాష్ట్ర కురుమ సంఘం యువత, కాంగ్రెస్ నాయకులు తూంకుంట అరుణ్ కుమార్ కలిసి సన్మానించి పుష్పం గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. వెంట బొమ్మరాజ కృష్ణమూర్తి, నవీన్ ముదిరాజ్ ఆన్నారు.
– అబిడ్స్, జూన్ 28

వాణిజ్య పన్నుల శాఖ, ఎక్సైజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజ్వాని టీసీటీఎన్‌జీవో సెంట్రల్ అసోసియేషన్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఆయా శాఖలలో పెడింగ్‌లో ఉన్న సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రహమత్ అలీ, దేవులపల్లి శ్రీనివాస్‌రావు, హరిప్రసాద్, మధు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.
– అబిడ్స్

ప్రజలకు పారిశుధ్య సమస్యలు లేకుండా చూడండి

కార్వాన్ నియోజకవర్గం గోల్కొండ, టోలిచౌకి, లంగర్‌హౌస్, నానల్‌నగర్ డివిజన్లలో ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంత్ ఆకస్మికంగా పర్యటించారు. పారిశుధ్య సమస్యలు లేకుండా అధికారులు పని చేయాలని ఆదేశించారు. బస్తీలు, కాలనీలలో ఎక్కడా చెత్త కుప్పలు నిల్వ ఉంచకుండా తరలించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో డిప్యూటీ కమిషనర్ శశిరేఖ, ఏఎంఓహెచ్ డాక్టర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.
– మెహిదీపట్నం, జూన్ 28

ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

చిక్కడపల్లి, జూన్ 28: రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల్లో ఆసరా పెన్షన్ పెంచుతామని ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. చిక్కడపల్లిలోని వేదిక రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వేదిక రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.వెంకట్, ఎం. అడవయ్య మాట్లాడారు. జూలై 3న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ దివ్యాంగులకు రూ.6000, వృద్ధులకు, వితంతులకు రూ.4000 పెన్షన్ పెంచుతామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ ఏర్పడి ఏడు నెలలు గడస్తుందని, కాని, పెన్షన్స్ పెంపు గురించి ఏమాత్రం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. రాష్ట్ర కోశాధికారి ఆర్.వెంకటేశ్, ఉపాధ్యక్షుడు రాజు, మధు బాబు, కాశప్ప తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్షను రద్దు చేయాలి

కాచిగూడ, జూన్ 28: నీట్ పరీక్ష అవకతవకలపై విచారణ జరిపించి, విద్యార్థులకు న్యాయం చేయాలని ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, పీడీఎస్‌యూ, పీవైఎల్, డీవైఎఫ్ఐ, ఏఐవైఎఫ్, వీజేఎస్ విద్యార్థి సంఘాలు బర్కత్‌పురలోని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఇంటిని శుక్రవారం ముట్టడించారు. అనంతరం, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి వ్యతిరేకంగా డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు.శాంతి భద్రతలకు విఘాతం కల్గుకుండా కాచిగూడ ఇన్‌స్పెక్టర్ లక్ష్మీకాంత్‌రెడ్డి నేతృత్వంలో వివిధ సంఘాల విద్యార్థులను అరెస్ట్ చేసి, పోలీస్‌స్టేషన్‌లకు తరలించారు.

కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలుచేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సంఘం అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ

చిక్కడపల్లి, జూన్ 28 : కల్లుగీత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. గోల్కొండ చౌరస్తాలోని తెలంగాణ కల్లుగీత కార్మిసంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం అధ్యక్షుడు మేకపోతుల వెంకటరమణ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వినతిపత్రం ఇచ్చామని, కానీ ఇప్పటి వరకు ఎలాంటి పురోగతి లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంలో వందలాది మంది గీత కార్మికులు చెట్లపై నుంచి పడి చనిపోవడం, దివ్యాంగులు కావడం జరుగుతుందని, ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు రూ. పది లక్షల ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇస్తామని, అధికారంలోకి వచ్చి ఆరు నెలలైనా ఇవ్వలేదన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు జయరాములు, వి.వెంకట నరసయ్య, గౌని వెంకన్న, బాల్నె వెంకట మల్లయ్య, చేగాని సీతారాములు, ఎస్.రమేశ్‌గౌడ్, అరుణ్‌కుమార్, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

జూలై 1 నుంచి సాహితీ సమాలోచన సప్తాహం

ముషీరాబాద్, జూన్ 28: ప్రముఖ సాహితీవేత్త, పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ రచించిన విభిన్న సాహిత్యంపై వచ్చే నెల 1వ తేదీ నుంచి వారం రోజుల పాటు సాహితీ సమాలోచన సప్తాహం కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చిక్కడపల్లి త్యాగరాయగానసభ అధ్యక్షుడు వీఎస్ కళా జనార్దనమూర్తి తెలిపారు. శుక్రవారం గానసభలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సాహితీ సప్తాహంలో భాగంగా 1వ తేదిన ఇనాక్ కథానికా సాహిత్యం, 2న పరిశోధనా సాహిత్యం, 3న కవితా సాహిత్యం, 4న నవలా, 5న నాటకం, 6న విమర్శన, 7న అనువాద సాహిత్యంపై ప్రసంగ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి సాయంత్రం 6 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, వివిధ రంగాల ప్రముఖులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.

రివాల్యుయేషన్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ఉస్మానియా యూనివర్సిటీ, జూన్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ కోర్సు పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ మెయిన్, మొదటి సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్, రెండో సెమిస్టర్ సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు మెమోలను మూడు వారాల తర్వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసుకోవాలని సూచించారు. రివాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి, వచ్చే నెల 4 లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో వచ్చే 6 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి వచ్చే నెల 4 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www. osmania. ac.inలో చూసుకోవచ్చన్నారు.

బీఈడీ పరీక్షా ఫీజు స్వీకరణ

ఓయూ పరిధిలోని బీఈడీ కోర్సు పరీక్షా ఫీజు ను స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఈ కోర్సు నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్షా ఫీజును వచ్చే నెల 22 లోగా సంబంధిత కళాశాలల్లో చె ల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రు సుంతో 25 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఆగస్టు, సెప్టెంబర్‌లో నిర్వహించనున్నట్లు తె లిపారు. పరీక్షా తేదీల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరాలకు వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవచ్చన్నారు.

ఎంసీఏ పరీక్షా ఫలితాల విడుదల

ఓయూ పరిధిలోని ఎంసీఏ కోర్సు పరీక్షా ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎంసీఏ (సీబీసీఎస్) (రెండేండ్ల కోర్సు) సెమిస్టర్, ఎంసీఏ (సీడీఈ) (సీబీసీఎస్) రెండో సెమిస్టర్ పరీక్షా ఫలితాలను విడుదల చేశామని చెప్పారు. ఫలితాల కోసం www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

వివిధ కోర్సుల పరీక్షా తేదీల ఖరారు

ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీ లను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఎఫ్ఏ (అప్లైడ్ ఆర్ట్స్, ఫొటోగ్రఫీ, పెయింటింగ్) కోర్సుల రెండు, మూడు, నాలుగు, ఆరు, ఎని మిదో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్ లాగ్ పరీక్షలను వచ్చే నెల 4 నుంచి, బీ ఫార్మసీ (పీసీఐ) ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్‌లాగ్ పరీక్షలను వచ్చే నెల 9వ తేదీ నుంచి నిర్వ హించనున్నట్లు చెప్పారు. వివ రాలను వెబ్‌సైట్ www. osmania.ac.inలో చూసుకోవాలని అన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను మెరుగు పరచాలి : కలెక్టర్

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి విద్యాశాఖ అధికారులు కృషి చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శుక్రవారం గోల్కొండ ప్రభుత్వ బాలుర, బాలికల పాఠశాలలో కలెక్టర్ అనుదీప్ , కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మొహినుద్దీన్‌లు ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పాఠ్య పుస్తకాలు, యూనిఫాంల పంపిణీ గురించి ఆరా తీశారు. కార్పొరేటర్లు ఎండీ నసీరుద్దీన్, స్వామి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.
– మెహిదీపట్నం, జూన్ 28

ఎమ్బీ ఎస్ ప్రసాద్‌కు వెంకటరమణ స్మారక పురస్కారం

రచయిత ఎమ్బీఎస్ ప్రసాద్‌కు పురస్కారాన్ని బహూకరిస్తున్న డా.మోహన్‌కందా

రవీంద్రభారతి,జూన్ 28 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, శోభా ఇంటర్నేషనల్ అకాడమీ నిర్వహణలో శుక్రవారం రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ రచయిత ముళ్లపూడి వెంకటరమణ 94వ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విశ్రాంత ముఖ్యకార్యదర్శి డా.మోహన్‌కందా విచ్చేసి వెంకటరమణ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రచయిత ఎమ్బీఎస్ ప్రసాద్‌కు ముళ్లపూడి వెంకటరమణ స్మారక పురస్కారం ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.మామిడి హరికృష్ణ, ముళ్లపూడి శ్రీదేవి, యువకళావాహిని అధ్యక్షుడు లంకా లక్ష్మీనారాయణ, యాట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం బొగ్గు గనుల వేలం ఆపాలి..

ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఎం నాయకులు

అంబర్‌పేట, జూన్ 28 : కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలని, సింగరేణికి నేరుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం అంబర్‌పేట జోన్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన చేపట్టారు. శివంరోడ్డులోని బతుకమ్మకుంట లేబర్ అడ్డా వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్లకార్డులు పట్టుకొని ఈ నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జోన్ కన్వీనర్ మహేందర్ మాట్లాడుతూ.. మంచిర్యాల జిల్లాలోని శ్రావణపల్లి బొగ్గు బ్లాకును కేంద్ర ప్రభుత్వం వేలం వేస్తున్నదని, సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో పాటు వేలం పాటలో పోటీ పడాలని నిర్ణయించిందన్నారు. రాష్ట్రం నుంచే బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి హైదరాబాద్ కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయమని పేర్కొన్నారు. సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

నల్గొండ జిల్లా వైద్యుల నిరసన

సుల్తాన్‌బజార్, జూన్ 28: నల్గొండ జిల్లా ప్రభుత్వ దవాఖాన వైద్యులను అవమానపర్చడం పట్ల ఉస్మానియా మెడికల్ కళాశాల వైద్యులు, ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు. శుక్రవారం ఉస్మానియా మెడికల్ కళాశాల ఆవరణలో కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ టకీయొద్దీన్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అనితతో పాటు ఇతర వైద్యులు నిరసన తెలిపారు.

గెస్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేయాలి

సుల్తాన్‌బజార్, జూన్ 28 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విధులు నిర్వహిస్తున్న గెస్ట్ లెక్చరర్లను రెగ్యులరైజ్ చేలంటూ శుక్రవారం గాంధీభవన్‌లో ప్లకార్డులు ప్రదర్శిస్తూ నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1600 మంది ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో గెస్ట్ లెక్చరర్‌లుగా విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా గాంధీభవన్ నాయకుడు కుమార్‌రావుకి వినతి పత్రం సమర్పించారు.

మల్లేపల్లిలో డ్రైనేజీ మరమ్మతులు

నాంపల్లి నియోజకవర్గం మల్లేపల్లి డివిజన్‌లో శుక్రవారం కచ్చామోరీలను జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులు శుభ్రం చేశారు. మురికి కాలువలను శుభ్రం చేయాలని ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్ ఆదేశించడంతో పనులను చేపట్టారు.
– మెహిదీపట్నం, జూన్ 28

డాక్టర్ల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయడం హర్షణీయం

సుల్తాన్‌బజార్,జూన్ 28: వైద్య ఆరోగ్య శాఖలో 435 సివిల్ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ల భర్తీకి రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేయడం పట్ల తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కత్తి జనార్దన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం కోఠిలోని డీఎంహెచ్ఎస్ ఆవరణలో మాట్లాడుతూ.. వైద్య ఆరోగ్య శాఖలో సీఏఎస్ డాక్టర్లను నియమించడం ద్వారా ప్రజలకు పూర్తి స్థాయిలో మెరుగైన వైద్య సేవలను అందించేందుకు అవకాశం ఉంటుందని అన్నారు.

చికిత్సపొందుతూ.. యువకుడు మృతి

అబిడ్స్, జూన్ 28 : అబిడ్స్ జీపీఓ వద్ద ఈనెల 27 న రాత్రి రోడ్డు దాటుతుండగా ప్రమాదానికి గురైన గుర్తుతెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందాడు. జేఎన్ రోడ్ సోని సెంటర్ వద్ద రాత్రి 11:40 గంటలకు జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడిని అబిడ్స్ పోలీసులు దవాఖానకు తరలించారు. 30 సంవత్సరాలు ఉన్న ఈ యువకుడి ఆచూకీ తెలిసిన వారు 87126 60113 మొబైల్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

ఘనంగా పీవీ జయంతి..

పీవీ నరసింహారావు జయంతిని శుక్రవారం నల్లకుంట డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జి.లక్ష్మణ్ ఆధ్వర్యంలో నర్సింహబస్తీలో నిర్వహించారు. దీనిని పార్టీ సేవాదళ్ మాజీ అధ్యక్షుడు పొన్నాడ సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా హాజరై పీవీ చ